RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 39 పేజీలు - 08 మంగళవారం 06 జనవరి 2026

## కొత్త సర్పంచ్‌ల్తో నేడు కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

● దమ్ముంటే జడ్పీ ఎన్నికలు పెట్టాలని దయాకర్రావు డిమాండ్



**తొలి అక్షరం/జనగామ,జనవరి5:** దమ్ముంటే జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సవాలు విసిరారు. అప్పుడే కేసీఆర్ పాలన బాగుందో, రేవంత్ పాలన బాగుందో తేలిపోతుందని స్పష్టం చేశారు. జనగామలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పెంబర్తి నుంచి జనగామ చౌరస్తా మీదుగా సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ కన్వెన్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లతో కేటీఆర్ ఆత్మీయ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏర్పాట్లను సోమవారం నాడు ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 50 శాతానికిపైగా సర్పంచ్‌లను గెలుచుకున్నామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల డైవర్షన్ కోసమే కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు.

● వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం ● పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే ● మండలిలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



### రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి

# సోలార్ పవర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 05 :**రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బొనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు మిగతా2లో...

### ప్రధాని మోడీతో

# యోగి భేటీ

- యూపీ రాజకీయాలపైనే ఇరునేతల చర్చలు?



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 05 :** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ప్రధానంగా యూపి రాజకీయాలపైనే వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు చర్చించారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై కూడా ఉభయ నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు. ఉత్తర ప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మిగతా2లో...

## అమెరికా దాడితో 40 మంది పౌరుల మృతి

విద్యుత్ వ్యవస్థ దెబ్బ తినడంతో పలుచోట్ల అంధకారం

వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి


2లో

## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 05 :**ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రు లు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.



## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

- శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 05 :** శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను మిగతా2లో...

### కవిత వ్యాఖ్యల ఆధారంగా

# చర్యలు తీసుకోవాలి

రేవంత్ రెడ్డికి బిజెపి అధ్యక్షుడి సూచన

పార్టీ పెట్టాలనుకోవడం ఆమె వ్యక్తిగతం అని వ్యాఖ్య



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 05 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు మిగతా2లో...



## కవిత పార్టీ.. తెలంగాణ జాగృతి

మీడియా సమావేశంలో ప్రకటన


**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 05 :** ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. సోమవారం నాడు శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత.

మిగతా2లో...

### పోలవరం- నల్లమల్ల సాగర్

# ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

● ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 05 :** పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును

మిగతా2లో...

### మహిళా సాధికారితకు


# పెద్దపీట

- మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి
- ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా
- ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 05 :**మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 05 :**ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారిం చేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. మిగతా2లో...

## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయ వాదులతో సమావేశం అవుతామని వెల్లడిం చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొ చ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు- రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రికల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 బూటఇ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

## మహిళా సాధికారితకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే సోమవారం కూడా బీఆర్ఎస్ సభకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరుకావొద్దని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ అసెంబ్లీని బహిష్కరించిన విషయం తెలిసిందే.

## అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

**తొలి అక్షరం/వాషింగ్టన్,జనవరి 05 :** వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷-లోరస్‌ను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది.

# మాతృభాషే మన శ్వాస కావాలి

**అమ్మ భాషను మరచిపోవడం సరికాదు**

**తెలుగు మహాసభల్లో వెంకయ్యనాయుడు**



**తొలి అక్షరం/గుంటూరు,జనవరి 05 :** తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. మనమంతా తెలుగువారమై ఉండికూడా తెలుగు మాట్లాడక పోవడం సరికాదన్నారు. తెలుగు అమ్మ భాషని అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. 'నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. ఇలా చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు. మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుందని వెంకయ్య నాయుడు తెలిపారు.

## ప్రధాని మోడీతో యోగి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ, సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14-15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల పక్రియ త్వరలో చేపడతారు. ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రివర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చని చెబుతున్నారు.

## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్ట్రోప్లేటింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు.ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

## కవిత పార్టీ..తెలంగాణ జాగృతి

(మొదటి పేజీ తరువాయి)

కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తన నేతృత్వంలో నడుస్తున్న జాగృతి సంస్థనే కొత్త పార్టీగా అవతరించనుందని కవిత ప్రకటించారు. రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తానన్నారు. ఇంటి పార్టీ నుంచి అవమాన భారంతో బయటకు వస్తున్నానని.. గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతామన్నారు. సమస్యలపై పోరాడుతామన్నారు. రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా జాగృతి అవతరిస్తుందన్నారు కవిత. అంతకుముందు శాసనమండలిలో మాట్లాడిన కవిత కన్నీటిపర్యంతం అయ్యారు. ఇదే తన చివరి ప్రసంగం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఓ వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని, బలమైన శక్తిగా తిరిగి చట్టసభలకు వస్తానంటూ కవిత చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. అయితే, ఎమ్మెల్సీ కవిత తాజా వ్యాఖ్యలతో ఆమె కొత్త పార్టీపై కొన్ని నెలలుగా సాగుతున్న ప్రచారానికి తెరపడింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

## కవిత వ్యాఖ్యల ఆధారంగా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అనడం ఎమ్మెల్సీ కవిత అవగాహనా లోపమని తెలిపారు. సోమవారం నాడు శాసన మండలికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో తనది ఇదే చివరి ప్రసంగమని కన్నీరు పెట్టుకున్నారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని..

బలమైన శక్తిగా తాను మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ భవిష్యత్‌తోపాటు తాను ఎదుర్కొన్న పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీపై కవిత హాట్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కవిత విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**• యుటిఎఫ్ క్యాలెండర్ డైరీలను మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ఆవిష్కరించారు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 5:** నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ క్యాలెండర్ మరియు డైరీలను మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘ ఉపాధ్యాయులు అంకితభావంతో నిర్విరామంగా కృషి చేసి ఉన్నత ఫలితాలను సాధించారని అన్నారు.సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలని, సీపీఎస్ విధానం ను వెంటనే రద్దు చేయాలని ,పెండింగ్ బిల్లులు,డిఎలు వెంటనే చెల్లించాలని,పిఆర్ సి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న మాట్లాడుతూ.కేజీబీవీ కేజీబీవీ , మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలని ,హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జి. రంజిత్ కుమార్, కోట జనార్ధన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలగం శ్రీనివాస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్ నాయకులు నరేందర్, భాస్కర్, రవీందర్, యూగేందర్,రవి,రాకేష్,దుర్గయ్య,విజయకుమార్, రామ్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో సమీక్ష

**• తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 5:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొర్రూర్ తహసీల్దార్ జి శ్రీనివాస్, తొర్రూర్ ఎస్సై గొల్లపూడి ఉపేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, స్టేట్ ఎలక్షన్ కమిషన్ పోర్టల్ ద్వారా పోలింగ్ స్టేషన్ల వారీగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఈ జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి,ఓట్ల నమోదు,తొలగింపు లేదా మార్పుల విషయంలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం కీలకమని,ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడటమే లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో ఓటర్ల వివరాల సేకరణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు ఎన్నికల విభాగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యమే మహాబలం: పురపాలక సంఘ కమిషనర్ రాజేశ్వర్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 5:** ఐక్యమత్యమే మహాబలమని పురపాలక సంఘ కమిషనర్ రాజేశ్వర్ అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని డి డబ్ల్యు జే యు (దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్) జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యమత్యమే మహాబలమని ఆ విధంగా పాత్రికేయ మిత్రులు ఐకమత్యంగా ఉండాలని అన్నారు. పాత్రికేయ మిత్రులు తమ వృత్తిలో ఎన్నో ఒడిదురుకులు ఎదుర్కొంటు ఉంటారని, అయినను తమ వృత్తినే దైవంగా భావిస్తూ ముందుకు కొనసాగడం హర్షింపదగి విషయమని కొన్ని ఆడారు. పాత్రికేయ వృత్తి ఎంతో ఉన్నతమైందని దానిని విలువలతో కూడుకుందని అన్నారు. పాత్రికేయులు వృత్తులు దృఢ సంకల్పంతో అంకిత భావంతో పనిచేస్తా సమాజానికి, సంఘానికి, ప్రజలకు మేలు చేసే కథనాలు అందించాలని కోరారు. కమిషనర్ ను కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మారపు శ్రీనివాస్, జిన్న లచ్చయ్య, చింతకుంట్ల ఏకాంబరం, సిరిపంగి నాగేశ్వరరావు, వల్లందాస్ సుధీర్, దళిత వర్కింగ్ జర్నలిస్ట్ నాయకులు కొత్తపెల్లి కిషోర్, సంజీవ తదితరులు ఉన్నారు.

# పరామర్శ



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 5:** స్వల్ప అస్వస్థతకు గురై స్థానిక ఐకాన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ని పరామర్శించిన నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మారగొని గణేష్ జాన్ శాస్త్రి జైపాల్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు

# తొర్రూర్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**• ముఖ్యఅతిథిగా తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 5:** తొర్రూర్ టౌన్ పోలీస్ స్టేషన్ విభాగము మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఐక్యూఏసి విభాగముల వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ పాల్గొని ముఖ్యంగా ఆన్లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటిని అరికట్టవచ్చని సూచించారు.ఎవరైనా అపరిచితుల నుంచి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు టెన్షన్ పడుతూ వారికి మన వివరాలన్నీ చెప్పకూడదన్నారు.వివిధ రకాల సైబర్ మోసాలను వివరిస్తూ డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని వారు డిజిటల్ అరెస్ట్ అని మిమ్మల్ని భ్రమింప చేసినప్పుడు వారి భ్రమలో పడకూడదని అదేవిధంగా వారి డిమాండ్లను అంగీకరించి మోసపోవద్దని అలాంటి వారిని ఉదాహరణలతో వివరిస్తూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని గుర్తు చేశారు ఎప్పుడైనా ఆన్లైన్ మోసాలకు లోనైనప్పుడు 1930 కి గోల్డెన్ మొదటి 60 నిమిషాలు అవర్ లోపు డయల్ చేసినట్లయితే వారి బ్యాంక్ అకౌంట్ బ్లాక్ చేసి రికవరీ చేసుకోవచ్చని తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు మాట్లాడుతూ సైబర్ నేరాలపై ముఖ్యంగా యువత అవగాహన కలిగి ఉండి ఇతరులను చైతన్య పరచాలని తద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చు అన్నారు.మరియు ఐక్యూఏసి కోఆర్డినేటర్ వై రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.మొబైల్ ఫోన్లలో వచ్చే వివిధ మోసపూరిత ప్రకటనల లింకులను తెరచి మోసపోకుండా వాటిని నిజమైనవిగా నిర్ధారించుకున్న తర్వాతే ఓపెన్ చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ ఆధ్యాపకులు డాక్టర్ శాంతి కుమార్, డాక్టర్ సుజాత,డాక్టర్ పార్వతి,డాక్టర్ వాల్యా, డాక్టర్ అంజు ఆరా,డాక్టర్ సునీల్, తదితర అధ్యాపక బృందం మరియు అధ్యాపకేతర బృందం, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎప్పుడు సంతోషంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 5:** పాత్రికేయ మిత్రులు ఎప్పుడు సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని డి డబ్ల్యు జే యు (దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్) జిల్లా అధ్యక్షులు కటుకూరి ప్రసాద్ ఆధ్వర్యంలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు సోమవారం జిల్లా సంయుక్త కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్ టోప్పో ల ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులు ఎప్పుడు సంతోషంగా ఉండాలని అన్నారు. పత్రిక రంగం లేని కాకుండా, వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉండాలని అన్నారు. కలెక్టర్లు కలిసిన వారిలో దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మారపు శ్రీనివాస్, జిన్న లచ్చయ్య, చింతకుంట్ల ఏకాంబరం, సిరిపంగి నాగేశ్వరరావు, వల్లందాస్ సుధీర్, దళిత వర్కింగ్ జర్నలిస్ట్ నాయకులు కొత్తపెల్లి కిషోర్, సంజీవ తదితరులు ఉన్నారు.

# అమెరికా దురహంకార చర్యలను ఖండించండి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



**తొలి అక్షరం/ఏన్కూర్ జనవరి 5:** ఏన్కూర్ మండల కేంద్రంలో సోమవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వెనుజులా దేశం పై అమెరికా దాడులను ఖండిస్తూ ప్లే కార్డ్స్ తో నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్కే లాల్మియా మాట్లాడుతూ నచ్చని దేశాలను నయానో భయానో లొంగదీసుకోవటం మాట వినకపోతే ఆయా దేశాల అధినేతలను శిక్షంచడం అమెరికాకు పరిపాటిగా మారిందన్నారు. 1989 లో నాటిన అమెరికా దేశమైన పనామాపై అమెరికా సైన్యం దండయాత్ర చేసి ఆ దేశ పాలకుడు మాన్య ల్ నోరిగాను గద్దె దింపి శిక్షంచిందన్నారు. 2003లో ఇరాక్ పై యుద్ధం చేసి సద్దాం హుస్సేన్ నిర్బంధించి శిక్షంచింది అన్నారు. ఇప్పుడు వెనుజులాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలాస్ మధు రోను అతను భార్యను బంధించిందన్నారు. ఇది దుర్మార్గమైన చర్య అన్నారు ఒక దేశం మరో సార్వభౌమ దేశం పై దాడి చేసి ఆ దేశ నేతను భార్య సమేతంగా ఎత్తుకెళ్లటం అంతర్జాతీయ చట్టాలను సంప్రదాయాలను పద్ధతులను తుంగలో తొక్కడం అన్నారు. వెనుజులా దేశంలో ఉన్న ఆయిల్ సంపద బంగారుగనులపై ఆధిపత్యం కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంపు వ్యవహరిస్తున్న తీరు అంతర్జాతీయ చట్టాలను తీవ్రంగా ఉల్లంఘించడమే అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏనుకూరు మండల కార్యదర్శి కొండే వెంకటేశ్వర్లు ఎస్ కే జానీ జరప రాంబాబు కోటేశ్వరరావు నరసింహారావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నేడు పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: వెటర్నరీ డాక్టర్ ఆర్ వినయ్ కుమార్

**తొలి అక్షరం/ మాదుగులపల్లి/జనవరి 5:** మండల పరిధిలోని కుక్కడం మరియు చింతలగూడెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ ప్రాథమిక పశువైద్యశాల మాదుగులపల్లి వారి ఆధ్వర్యంలో . 06-01- 2026 మంగళవారం రోజున ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించబడుతుందని గ్రామంలోని పాడి రైతులు, పశుపోషకులు పశు వైద్య సేవలను మరియు గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు ప్రత్యేకంగా చికిత్స చేసి మందులు ఇవ్వబడతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ డాక్టర్ ఆర్ వినయ్ కుమార్ తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ ఐ సంధ్య




**తొలి అక్షరం/ఏన్కూరు జనవరి 5:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏన్కూర్ సబ్ ఇన్స్పెక్టర్ సంధ్య సూచించారు. సోమవారం ఏన్కూర్ మండలంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో వచ్చిన లింకులు ఓపెన్ చేయొద్దని, ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీలు అడిగితే చెప్పొద్దని సూచించారు.

# ఆర్థిక సహాయం





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 5:** నియోజవర్గ కేంద్రం పటేల్ నగర్ (4వ వార్డు) నిరుపేద కుటుంబానికి కి చెందిన వాడపల్లి పాండయ్య( టైలర్ ) అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రారంభమైన 30వ డివిజన్ యూత్ క్రికెట్ పోటీలు...

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి05:** కీ.శే. కొమ్ముల ప్రేమ్ సాగర్ జ్ఞాపకార్థం, యువజన నేత కల్లేపల్లి బాలరాజ్ ఆధ్వర్యంలో కరీంనగర్ 30 వ డివిజన్ యూత్ క్రికెట్ పోటీలు సోమవారం రోజున అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాల్ రాజ్ మాట్లాడుతూ 30 డివిజన్ యువకులు క్రీడల్లో రాణించడానికి, డివిజన్లోని యువత ప్రతిభను చాటి చెప్పడానికి క్రికెట్ పోటీలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఇట్టి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, పోటీల్లో గెలుపొందిన జట్లకు విన్నర్ కు బహుమతిగా రూ.50 వేలు, రన్నర్ కు 25 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో 164 మంది పిల్లలకు స్వర్ణామృత ప్రాసన చుక్కల మందు..




**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి05:** మాధవ సేవా సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున మాధవ నిలయంలో స్వర్ణామృత ప్రాసన చుక్కల మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 164 మంది పిల్లలు స్వర్ణామృతప్రాసన చుక్కల మందును ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంత కార్యావాహ ఆదరనీయ కాచం రమేష్ , మాధవ సేవా సమితి అధ్యక్షులు సీఏ నిరంజనా చారి. మానవీయ జిల్లా సహ సంఘ చాలక ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ సహ కార్యవాహ మురళి జీ, సమితి కార్యదర్శి కామరపు ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాదిగా సుక్క శ్రవణ్



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 5:**రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సుక్క శ్రవణ్ ప్రభుత్వం న్యాయవాదిగా ఎన్నికైనారు చిన్నతనం నుంచి కష్టపడుతూ అంచలంచలుగా ఎదిగిన సుక్క శ్రవణ్ ప్రభుత్వం న్యాయవాదిగా ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని ఆయన స్నేహితులు బంధువులు ఆనంద వ్యక్తం చేశారు

# నెక్కొండ ముద్దు బిడ్డ డాక్టర్,ఈదునూరి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

**- నెక్కొండ మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్**



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 5:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నుండి నెక్కొండ ముద్దుబిడ్డ డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు కాకతీయ యూనివర్సిటీ నుండి అర్ధ శాస్త్ర విభాగం లో డాక్టరేట్ పొందిన సందర్భంగా వారిని శాలువాతో సన్మానించిన గటిక, అజయ్ కుమార్, కొమ్ము. రమేష్ యాదవ్ , తాటిపల్లి. శివ కుమార్ , దాసరి. శ్రీనివాస్ , కారింగుల. సురేష్ , దేవనబోయిన. వీరభద్రం , ఈదునూరి. వెంకన్న , కోటిరెడ్డి , ఊళ్లేరావు. ప్రభాకర్ ,రేగుల. అశోక్ ,ఈదునూరి. దిలీప్ ,కందిక. శ్రీనివాస్ , మూడ్. శ్రీనివాస్ , కొంగర. సూర్యారావు ,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ- శ్రీనివాస్

**- తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్.**



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 5:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్ప్రో ల్ గ్రామంలో ఎలుక సారమ్మ -వెంకన్న కుమార్తె ఎలుక ఇందు చిన్నారిని ఆశీర్వదించిన చెరువు ముందు తండా సర్పంచ్ కునుసోతు మంగమ్మ-శ్రీనివాస్ మరియు నెక్కొండ మండలం తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ వారితో పాటు గ్రామస్తులు,పెద్దలు,ఎలుక సారయ్య, ఎలుక సాంబయ్య,ఎలుక అశోక్,సత్యమూర్తి సార్,గుగులోతు శ్రీనివాస్, కాసాని అశోక్,అన్న బోయిన రాజు, గుగులోతు బద్రు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నారం గ్రామ సర్పంచ్ వెలగపురి జనని నరసింహారావుకి సన్మానం..

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 5:**ఎన్నారం జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ని సందర్శించిన ఎన్నారం నూతన గ్రామ పాలకవర్గ సభ్యులు... పాఠశాలని సందర్శించి విద్యార్థులకి కల్పించే సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు, బడికి కావలసిన అవసరాలు కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది..మొదటి సారి పాఠశాలకి వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాదేవి వారి యొక్క స్టాఫ్ సర్పంచ్ జనని నర్సింహారావు ని ఉపసర్పంచ్ జగన్ రెడ్డి ని సన్మానించడం జరిగింది, కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ సుధాకర్ , సుదర్శన్ శ్రీను ఇతర సభ్యులు గ్రామ సీక్రెటరీ శేఖర్ , ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది..



# వెల్లంకిలో లైబ్రరీని సందర్శించిన పోచంపల్లి లీడేల్ స్కూల్ విద్యార్థులు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 5:** మండలంలోని వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన లైబ్రరీని యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సోమవారం సందర్శించారు. వెల్లంకి గ్రామానికి చెందిన కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కర్నాటి శ్రవణ్ కుమార్ విఠలాచార్యను శాలువాతో సన్మానించి గ్రంథాలయం కోసం పుస్తకాలను, వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగ విఠలాచార్య మాట్లాడుతూ గ్రంథాలయాలు, విద్యాలయాలు విజ్ఞాన భాండాగారాలని పుస్తకాలు ఉన్నచోట న దేవతలు ఉంటారని, నా వద్ద విద్యాభ్యాసం చేసిన పలువురు అన్ని రంగాలలో అగ్రశ్రేణిలో రాణిస్తున్నారని అందులో తమ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు పోచంపల్లిలో లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం అభినందనీయమని, ఇలాంటి మరెన్నో స్కూలు ఏర్పాటు చేసి తమ గ్రామానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కర్నాటి మహదేవ్, కర్నాటి నరసింహ,గంజి భాస్కర్, లైబ్రేరియన్ తాటిపాముల స్వామి, వనం శిరీష, స్కూలు ప్రిన్సిపాల్ కాశీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత అవగాహన .. ఓ బైక్ అన్నలు హెల్మెట్ ధరించకుంటే పెట్రోల్ లేదు

**మండలంలోని బంకు యజమానులకు సూచనలు.. ఎస్ఐ ఎస్ కృష్ణయ్య**

**హెల్మెట్ లేని ప్రయాణం నరకానికి ప్రయాణం**





**తొలి అక్షరం/మాడుగులపల్లి /జనవరి 5:** నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ 2026 లో భాగాల్లో నల్లగొండ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో మండలంలోని సోమవారం అన్ని బంకుల వద్దకు వెళ్లి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుండి హెల్మెట్ ఉంటేనే టు వీలర్ వాహనదారులకు పెట్రోల్ అందించాలని బంకు నిర్వాహకులకు సూచించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలు బారినపడి అధిక సంఖ్యలో మరణిస్తున్నట్లు నివేదిక లు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. హెల్మెట్ లేక పోవడం వలన కింద పడిన వాహన దారులు తలలు పగిలి చనిపోతున్నారని చెప్పారు. హెల్మెట్ ధరించని కారణంగా జరుగుతున్న మరణాలను నిరోధించడానికి నో హెల్మెట్ నో పెట్రోల్ నినాదంతో ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రమాదాల నివారణకు పెట్రోల్ బంక్ నిర్వాహకులు, వాహనదారులు హెల్మెట్ లు ధరించి సహకరించాలని కోరారు. ఇక నుండి టూవీలర్లు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించి పెట్రోల్ పొందాలని కోరారు. పనిచేస్తున్న సిబ్బంది కి పెట్రోల్ బంక్ యజమానికి హెల్మెటు లేని వారికి పెట్రోల్ పోయొద్దని తెలిపారు. ఈ మూడు రోజులు అవగాహన కల్పిస్తాం ఆ తదుపరి రోజులలో ఎవరైతే హెల్మెట్ లేకుండా వస్తారో వారికి పెట్రోల్ పోయ వద్దని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్

**తొలి అక్షరం/వరంగల్ జిల్లా:** వరంగల్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్,టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆదేశాల మేరకు,వర్ధన్నపేట తాలూకా కార్యవర్గ సమావేశం తాలూకా అధ్యక్షులు దేవేందర్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్ హాజరై మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని,అందులో భాగంగా పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని,బకాయి పడిన డిఏలను వెంటనే విడుదల చేయాలని,పిఆర్సి వెంటనే అమలు చేయాలని ఉద్యోగుల సమస్యలతో పాటు పెన్షనర్ల సమస్యలు,నాలుగో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కరించాలని అన్నారు.జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం మాట్లాడుతూ సంఘ బలోపేతానికి ప్రతి సంఘ సభ్యుడు పాటుపడాలని,యధావిధిగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కారణాలు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాంబయ్య కార్యదర్శి భాను ప్రకాష్ టీఎన్జీవోస్ జిల్లా సహాయ కార్యదర్శి సునీత నాయర్ ప్రచార కార్యదర్శి గణేష్ తాలూకా కార్యదర్శి రవికుమార్ యూనిట్ నాయకులు విజేందర్ ఐలయ్య కొండేటి కుమార్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ నాయకులు మధు సలీం యాకుబ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వర్ధన్న పేట ఏరియా హాస్పిటల్ నర్సింగ్ యూనిట్ నూతనంగా ఏర్పాటు చేశారు అధ్యక్షురాలిగా సంధ్యారాణి ని ఎన్నుకోవడం జరిగింది





# పదేళ్ల తర్వాత తెలంగాణ ఉద్యమకారులు గుర్తుకు వచ్చారా?

**నోముల శంకర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు రామన్నపేట**







**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 5:** అనగనగా ఒక పిల్లి వాటి గుంపు నుండి విడిపోయి పెద్ద కొండమీద తపస్సు చేస్తూ ఉన్నది అక్కడ ఉన్న 40 ఎలుకల గుంపు రాజు పిల్లిని చూసి ఓ పిల్లి మహారాజా నీవు ఎందుకు తపస్సు చేస్తున్నావ్ అని అడగ్గా నేను మాంసాహారం తింటే నా ఆరోగ్యం చెడిపోయి చనిపోతానట అని నా దేవుడు కలలోకి వచ్చి చెప్పాడు అప్పటినుంచి ఈ గుట్టపైన తపస్సు చేస్తున్న అని వారికి చెప్పి 40 ఎలకల గుంపుతో సాహసం చేసింది కొన్ని రోజులు గడిచిన తర్వాత ఆ కొండను కొంతమంది తవ్వకాలు ప్రారంభించారు అప్పుడు కొండపై ఉన్న పిల్లి ఆ ఎలుకలతో చెప్పింది నేను మీకు కాపలాగా ఉంటా మీరు ఒక్కొక్కరిగా కొండలోక్కున్న రంధ్రంలోకి వెళ్ళండి అని నమ్మబలికింది ముందుగా ఎలక మారాజు వెళ్లగా ఆయనను చూసి మిగతావారు వెళ్లారు అప్పుడు పిల్లికి తన బుద్ధి పోనిచ్చుకోకుండా 41 మింగినది ఇలా కొన్ని రోజులు జరిగినది రోజురోజు ఎలుకలు తగ్గడం చూసి ఎలక మారాజుకు అనుమానం వచ్చి మన ఎలుకలను చంపేది ఎవరు అని మీటింగ్ పెట్టుకుని చర్చించుకోగా చివరికి 5 ఎలుకలు మాత్రమే మిగిలాయి రోజూ చివరి చొప్పున వస్తున్న ఎలకను ఎవరు తింటున్నారు అని పిల్లి పైన అనుమానం వచ్చినది ఎలుక మహారాజుకు ఈరోజు నేను చివరిగా వస్తా మీరు ముందుగా వెళ్ళండి అని మిగతా నాలుగు ఎలుకలకు చెప్పి తన జేబులో పిల్లికి కనిపించకుండా పెద్ద కత్తి పెట్టుకొని ఉన్నది ముందుగా నాలుగు ఎలకలు వెళ్లిన తర్వాత చప్పుడు చేయని పిల్లి చివరిగా వస్తున్న ఎలుకను అమాంతం మింగాపోయింది అది గ్రహించిన చివరగా వస్తున్న ఎలక మారాజు కత్తితో దాని గుండెల్లో గుచ్చినది అప్పుడు పిల్లి చనిపోయినదిపిల్లి ఎప్పటికైనా విశ్వాస జీవితం కాదు తన గుణాన్ని మార్చుకోదు నమ్మిస్తాది కానీ మాంసాహారం వచ్చిన చోట మనపై ఎదురు దాడి చేస్తుంది కాబట్టి పిల్లిని పిల్లి లాగానే చూడాలినువ్వు ఏడ్చినా నువ్వు తుడిచిన సచ్చిన మా బర్రె పలిగిన బుడ్డెడు పాలు ఇచ్చేనాడు తెలంగాణ ఉద్యమకారుల పైన సోయి లేదు కానీ నేడు జ్ఞానోదయం కలిగి నేను సాధువును నేను మహా జ్ఞానిని అని చెప్పుకోవడం మీకు మీరే సాటిమేం తెలంగాణ ఉద్యమకారులం కొట్లాడి తెలంగాణను సాధించుకున్నట్లుకచ్చితంగా 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయల పింఛన్ తప్పకుండా సాధిస్తాం.ఇట్లునోముల శంకర్తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు రామన్నపేట

# జిల్లేడు చౌదరిగూడ మండలానికి హైమాక్స్ వెలుగులు

- ఎంపీ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పథం
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు
- బీజేపీ జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు ఎదిర రాజు



**తొలి అక్షరం/చౌదరిగూడ, జనవరి 05:** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఎదిర జాకారం, జిల్లేడు గ్రామాలకు హైమాక్స్ లైట్లు మంజూరయ్యాయి.పాలమూరు ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ ఎంపీ నిధుల ద్వారా ఈ లైట్లను మంజూరు చేయడంతో గ్రామాల్లో అంధకారం తొలగి వెలుగులు విరజిమ్మనున్నాయి.ఈ సందర్భంగా బీజేపీ జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు ఎదిర రాజు మాట్లాడుతూ... తన విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడిన ఎంపీ అరుణమ్మకు మండల పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. హైమాక్స్ లైట్ల ఏర్పాటు వల్ల గ్రామాల్లో రాత్రి వేళ భద్రత పెరగడంతో పాటు ప్రజలకు సౌకర్యాలు మెరుగవుతాయని అన్నారు.భవిష్యత్తులో ఎంపీ సహకారంతో మరిన్ని నిధులు తీసుకొచ్చి జిల్లేడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ కీ సన్మానం

- మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు బిర్రు వేణు

**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మన తోటి ఫోటోగ్రాఫర్లు రాజకీయ ప్రవేశం చేసి మొదటిసారిగా ఉప సర్పంచ్ లు గా ధారావత్ సుమన్,తేజవత్ వీరేందర్, భానోత్ సరిత రాము, ఉప సర్పంచ్ గా అలాగే మౌటమ్ మౌనిక- కృష్ణంరాజు వార్డు మెంబర్ గా గెలిచినా సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్ దొనికే రాజేందర్ కి సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు బిర్రు వేణు. ఉపాధ్యక్షులు ఏకాంబరం. ప్రధాన కార్యదర్శి దేవేందర్. కోశాధికారి వినోద్.సభ్యులు రత్నం .వెంకన్న. సారంగపాణి . శేఖర్. అశోక్ .మధు,రమేష్ .లింగు .రాంబాబు,సతీష్ .ప్రవీణ్ .సురేష్. గోపి తదితరులు పాల్గొన్నారు.



# మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎస్సై రాజేష్, ఏఎస్ఐ బుచ్చయ్య , డైరెక్టర్ ఎమ్ డి. ఖాజా సిద్దిక్, ప్రిన్సిపల్ రమేష్ కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 05:** షాద్‌నగర్ మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ ఎమ్ డి. ఖాజా సిద్దిక్, ప్రిన్సిపాల్ ఎస్ రమేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై రాజేష్, ఏఎస్ఐ బుచ్చయ్య హాజరై, డైరెక్టర్ ఎమ్ డీ. ఖాజా సిద్దిక్, ప్రిన్సిపాల్ ఎస్ రమేష్‌తో కలిసి మాస్టర్ మైండ్ పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్య సాధన వంటి విలువలను పెంపొందించడంలో క్యాలెండర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఒక సంవత్సరం పాటు నిర్వహించే విద్యా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు ఇది మార్గదర్శకంగా ఉంటుందని పేర్కొన్నారు. చదువుతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. మాస్టర్ మైండ్ స్కూల్ విద్యా రంగంలో చేస్తున్న సేవలు



అభినందనీయమని కొనియాడారు. అనంతరం మాస్టర్ మైండ్ ఇంట్రస్ట్ స్కూల్ డైరెక్టర్ ఎమ్ డి. ఖాజా సిద్దిక్ మాట్లాడుతూ... విద్యార్థుల సమగ్రాభివృద్ధే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని చెప్పారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ వారిని భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అలాగే మాస్టర్ మైండ్ స్కూల్‌లో ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తున్నామని వివరించారు. సోమవారం మ్యాథ్స్ డ్రిల్ ద్వారా గణిత నైపుణ్యాల పెంపకం, మంగళవారం మాస్టర్ రైటర్ కార్యక్రమంతో అందమైన



హస్తలేఖ అభ్యాసం, బుధవారం సైన్స్ అడ్డ ద్వారా శాస్త్ర విజ్ఞానంపై ప్రాయోగికా అవగాహన, గురువారం నాడు చిల్డ్రన్ లెర్నింగ్ డెవలప్ ప్రోగ్రామ్ ద్వారా మేధస్సు, సృజనాత్మకత వికాసం శుక్రవారం మాస్టర్ రీడర్ ద్వారా పఠన నైపుణ్యాల అభివృద్ధి, శనివారం షోకేస్ డే / ఓపెన్ యాక్టివ్ డే ద్వారా విద్యార్థుల ప్రతిభ ప్రదర్శన, ఈ వినూత్న కార్యక్రమాల ద్వారా మాస్టర్ మైండ్ పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోందని వారు తెలిపారు. త్వరలో EDNIVA 2026 8th జనవరి లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

**విద్యాభివృద్ధిలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి**

**- అంబేద్కర్ యువజన సంఘం**

**రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య**

**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజ్ఞ ఇనిస్టిట్యూట్లో తెలంగాణ గురుకుల టాలెంట్ టెస్ట్ -2026 ను నిర్వహించడం జరిగినది. టాలెంట్ టెస్ట్ కు వరంగల్, మహబూబాబాద్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట జిల్లాల నుండి 118 మంది విద్యార్థులు పోటీ పరీక్షకు, 150 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు కావడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యను మించిన ఆయుధం లేదని, సమాజంలో విద్యతో ఉన్నత స్థాయికి చేరి ఆదర్శంగా నిలుస్తూ సమాజ శ్రేయస్ కొరకు నిరంతరం పాటుపడాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత విద్య ద్వారానే ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని, ఏప్రిల్ 14 తేదీ అంబేద్కర్ జన్మదినాన్ని ప్రపంచ విజ్ఞాన దినంగా జరుపుకోవడానికి కారణం అతడు ప్రపంచంలోనే వేల పుస్తకాలను చదివి విజ్ఞానవంతుడు అయినాడని, మీరు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలని, ఇలాంటి పోటీ పరీక్షలు మీ



జ్ఞానాన్ని పరీక్షించుకోవడానికి, ఉన్నత చదువులకు ఎలా ప్రిపేర్ కావాలో అవగాహన పెంచుకోవడానికి ఎంతగానో దోహద పడుతుందని, ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగపరుచుకున్న విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు, టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన 5- టి జి (5వ తరగతి) విద్యార్థులకు షీల్డ్స్ మెమొంటోస్ ప్రథమ బహుమతి పోలినేని లక్ష్మ సాగరిక, ద్వితీయ బహుమతి, కంటే నక్షత్ర, తృతీయ బహుమతి కేశపాక మనేశ్వర్, చతుర్ధ బహుమతి మహమ్మద్ తల్వార్ రినాజ్, 5వ బహుమతి కొండపల్లి శాన్విక, 6వ బహుమతి భూక్య స్వాతి, 7వ బహుమతి మాధరబోయిన రిషిక, 8వ బహుమతి బాధరబోయిన అక్షత, 9వ బహుమతి భూపెల్లి అక్షత, 10వ బహుమతి మోలుగూరి రిషి, 11వ బహుమతి బోడ అక్షయ, 12వ బహుమతి యాసం హిమాన్షు, అదే విధంగా 6- టీజీ (6 వ తరగతి) లో ప్రథమ బహుమతి బిర్రు వర్షిత్, ద్వితీయ బహుమతి చింతకుంట్ల నిత్య, తృతీయ బహుమతి పాల్యా కార్తీక్



నాయక్, నాలుగవ బహుమతి కొంగర సంజయ్ దేవ్ లకు బహుకరించడం జరిగింది, అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన స్థానిక ఉపసర్పంచ్ సింగశీ శ్రావణి ప్రశాంత్, వార్డు మెంబర్స్ కందిక ఉమ వెంకన్న, మౌటం మౌనిక కృష్ణంరాజు మోహన్ ఘనంగా సన్మానించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, వార్డ్ మెంబర్స్ కందిక ఉమ వెంకన్న, మౌటం మౌనిక కృష్ణంరాజు, ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాశీకాల యాదగిరి, కల్యాణి, ఎగ్జామినేషన్ ఇంచార్జి కంటే సంధ్యారాణి అడ్మిషన్ ఇంచార్జిమనుబోతుల మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బందేల అరుణ్ కుమార్, జిల్లా సలహాదారులు కొంగర సూర్యరావు, చెన్నారావుపేట అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంతెన బాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరైనారు.

# అప్పల్‌రావుపేటలో ఘనంగా గౌడ పరపతి సంఘం వార్షికోత్సవం

**• నూతన సర్పంచ్ ఉడుగుల**

**అశోక్ గౌడ్‌కు ఆత్మీయ సన్మానం**



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అప్పల్‌రావుపేట గ్రామంలో గౌడ పరపతి సంఘం ఐదవ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి వారి ఆలయంలో సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి గ్రామ ప్రజలందరికీ మేలు జరగాలని మొక్కులు చెల్లించుకున్నారు. **సర్పంచ్‌కు ఘన సత్కారం:** వార్షికోత్సవం సందర్భంగా గ్రామానికి నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన ఉడుగుల అశోక్ గౌడ్ ని గౌడ సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నేతలు మాట్లాడుతూ.. తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి సర్పంచ్‌గా ఎన్నికవడం సంతోషకరమని, ఆయన నేతృత్వంలో అప్పల్‌రావుపేట గ్రామం ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడాలని ఆకాంక్షించారు. గౌడ పరపతి సంఘం అధ్యక్షులు, కార్యవర్గ ప్రతినిధులు, కుల బాంధవులు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 5:** రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అధ్యక్షతన సోమవారం పట్టణంలోని 1.2.8 వార్డులలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని, అర్హులకు సంక్షేమ పథకాలు అందలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తొర్రూరు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు అందించడం జరిగిందని, రెండో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామన్నారు. త్వరలో పేదలను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, తూనం శ్రావణ్ కుమార్, ధరావత్ సోమన్న, భూసాని రాము, తాళ్లపల్లి బిక్షం గౌడ్, సుదర్శన్, సమ్మయ్య, నర్మాటి గజానంద్, దొంగరి రేవతి శంకర్, కుషాల్, రాంబాబు పాల్గొన్నారు.

# జిల్లెల రాం రెడ్డి మృతి బాధాకరం

**- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**తొలి అక్షరం/నందిగామ, జనవరి 05:** నందిగామ మండలకేంద్రానికి చెందిన జిల్లెల రాం రెడ్డి మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం రోజున రాం రెడ్డి స్వగృహానికి వెళ్ళి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి నాయకులు విక్రమ్ శర్మ, దార సురేష్, ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మహిళల ధైర్యమే లక్ష్యం

**• సీఐ, ఎస్ఐలతో జాతీయ బీసీ సేన నేతల ఇంచార్జి ప్యాట జయ శ్రీకాంత్ భేటీ**






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 05:** షాద్‌నగర్ నియోజకవర్గంలో మహిళల భద్రత, సామాజిక అవగాహన అంశాలపై జాతీయ బీసీ సేన కీలకంగా ముందడుగు వేసింది. జాతీయ బీసీ సేన షాద్‌నగర్ నియోజకవర్గం ఇంచార్జి ప్యాట జయ శ్రీకాంత్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు కే. సరస్వతి సోమవారం షాద్‌నగర్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్‌ను, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుశీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు, వారు ధైర్యంగా ముందుకు సాగే విధానం, చట్టపరమైన రక్షణ అంశాలపై సీఐ విజయ్ కుమార్, ఎస్ఐ సుశీల అమూల్యమైన సలహాలు, సూచనలు అందించారు. మహిళలు ఎలాంటి పరిస్థితుల్లోనైనా భయపడకుండా చట్టాన్ని ఆశ్రయించాలని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. దీనికి స్పందించిన జాతీయ బీసీ సేన నియోజకవర్గం ఇంచార్జి ప్యాట జయ శ్రీకాంత్, టౌన్ అధ్యక్షురాలు కే. సరస్వతి మహిళల సాధికారతకు పోలీస్ అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో మహిళల రక్షణ, హక్కుల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ చేస్తున్న ప్రతి మంచి ప్రయత్నానికి జాతీయ బీసీ సేన పూర్తి సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. మహిళల్లో ధైర్యం నింపే దిశగా, పోలీస్ సమాజం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే విధంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు.

# శ్రీ పద్మావతి డ్రై క్లీనర్స్ షాప్ ప్రారంభం

**- కార్యక్రమానికి అతిథిగా హాజరైన కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్**

**తొలి అక్షరం/హన్మకొండ,జనవరి 5:** ఈరోజు స్థానిక కాకతీయ యూనివర్సిటీ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు వద్ద శ్రీ పద్మావతి డ్రై క్లీనర్స్ షాప్‌నీ నూతనంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి అతిథిగా హాజరైన కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ ఈ కార్యక్రమంలో డ్రై క్లీనర్ ప్రొప్రైటర్ రాజు, కేయూ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కొరపల్లి రాజేష్, రాజ్ కుమార్, మునికుంట్ల రాజు, పి రఘు, తదితరులు ఉన్నారు.

# చల్లా రమాదేవి పార్థివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి


**● ఘటించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**తొలిఅక్షరం/నెక్కొండ జనవరి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా నాగిరెడ్డి వారి సతీమణి చల్లా రమాదేవి అనారోగ్యం తో మరణించగా వారి పార్థివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ మేజర్ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, చల్లా శ్రీపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెరాబోయిన రమేష్, వార్డ్ మెంబెర్స్ రావుల మధుకర్ రెడ్డి,చల్లా విష్ణు రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు,చల్లా పాపిరెడ్డి,డాక్టర్ కుమారస్వామి, చల్లా రగోత్తమ్ రెడ్డి వనం యాకంతం, కదురు సాంబయ్య,కదురు జగన్,రామరాపు రాము,తాళ్లపెల్లి భాస్కర్,పొట్లపెల్లి వీరస్వామి, డిష్ రవి ఆకుతోట బుచ్చి రాములు మౌటం కిట్టు రావుల తిరుమల్ రెడ్డి పెరలా ఉపేందర్ తదితరులు పార్థివాదేహానికీ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

# సర్ ఐజాక్ పిట్‌మన్ ఘనంగా జన్మదిన వేడుకలు

**● న్యూ అంబికా టైప్ రైటింగ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ - మహమ్మద్ మసూద్ అలీ**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సొంబ వస్తం) జనవరి 5:** తొర్రూర్ డివిజన్ శాంతినగర్ న్యూ అంబికా టైప్‌రైటింగ్ ఓ షార్ట్‌హ్యాండ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం సర్ ఐజాక్ పిట్‌మన్ జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఆంగ్ల ఆవిష్కర్త, 1837లో ప్రపంచానికి ఫోనోగ్రఫీ (పిట్‌మన్ షార్ట్‌హ్యాండ్)ను పరిచయం చేసిన సర్ ఐజాక్ పిట్‌మన్ (1813–1897) జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ మహమ్మద్ మసూద్ అలీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిట్‌మన్ షార్ట్‌హ్యాండ్ ఆవిష్కరణ గురించి చర్చించడంతో పాటు, కేక్ కటింగ్, సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ వేడుకలకు హాజరైన విద్యార్థులు: సందీప్, మౌనిక, ఉదయశ్రీ, బిందు ప్రియ, సపుర ఫిరదౌస్, ముహమ్మద్ మసూద్ అలీ (ప్రిన్సిపల్). వారంతా సర్ పిట్‌మన్ సేవలను కొనియాడారు.ప్రిన్సిపల్ మహమ్మద్ మసూద్ అలి మాట్లాడుతూ, ఽసర్ ఐజాక్ పిట్‌మన్ ఆవిష్కరణ షార్ట్‌హ్యాండ్ రంగానికి విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది. మా విద్యార్థులు ఈ వారసత్వాన్ని కొనసాగిస్తారని ఆశిస్తున్నాంఽ అని అన్నారు.వేడుకలు ఇనిస్ట్యూట్ విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలను చైతన్యం చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 5:** రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలను చేతన మంత్రం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యపాక ఎల్లయ్య, జనరల్ సెక్రెటరీ తప్పెట్ల వీరన్న లు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణకు మాత సావిత్రిబాయి పూలే కి నివాళులర్పిస్తూ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే డాక్టర్ బాబా సాహెబ్,అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని ప్రతి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేస్తూ సంఘ నిర్మాణ బాధ్యతలు తమ కర్తవ్యంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తూ నూతన గ్రామపంచాయతీలలో సర్పంచులుగా వార్డు మెంబర్లుగా ఎన్నికైన ప్రతి షెడ్యూల్ కులాల అభ్యర్థులను ప్రతి ఒక్కరు సన్మానిస్తూ వారి కార్యక్రమాలను స్వాగతిస్తూనే షెడ్యూల్ కులాల హక్కులకై పోరాటం చేయాలని వచ్చే మార్చి నాటికి అంబేద్కర్ పూలే ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోతూ గ్రామ గ్రామానా అంబేద్కర్ విగ్రహాలకు జయంతి వర్ధంతి కార్యక్రమాలు ఆయా గ్రామ పంచాయతీల ద్వారా వచ్చే నిధులతోటే కార్యక్రమం నిర్వహించాలని దళిత సామాజిక వర్గాలను ప్రతి గ్రామంలో ఉండ బడిన ఎస్సీ, కమ్యూనిటీ భవనాలు లైబ్రరీలు ఏర్పాటు చేయాలని దానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ప్రతి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించుటకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐతమ్ వెంకటేశ్వర్లు జిల్లా కోశాధికారి మునిగంటి వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

**● ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు**

**● ఎన్పిఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 05:** లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకున్న సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి నేతృత్వంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడలూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు. బ్రెయిల్ లిపి ద్వారా దృష్టి లోపం ఉన్న వారు విద్యలో, ఉద్యోగాల్లో, సమాజంలో స్వతంత్రంగా ఎదగడానికి మార్గం ఏర్పడింది. ఇది కేవలం ఒక లిపి కాదు.వికలాంగులకు గౌరవం,ఆత్మవిశ్వాసం, సమాన హక్కుల కోసం చేసిన విప్లవం.నేటి ఆధునిక యుగంలో కూడా బ్రెయిల్ విద్యకు తగిన ప్రాధాన్యం లభించకపోవడం బాధాకరం. ప్రతి పాఠశాలలో, ప్రతి గ్రంథాలయంలో బ్రెయిల్ పుస్తకాలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అంధుల విద్యకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలి. వికలాంగులు దయతో కాదు, హక్కులతో జీవించాలి.సమాన అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం కావాలి. అందులకు ప్రత్యేక శిక్షణ తరగతులను ఉచితంగా అందించే కేంద్రాలను ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి డిమాండ్ చేశారు. వారి విద్య అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు లక్ష్మయ్య, యాదయ్య, చెన్నయ్య, శ్రీకాంత్, శంకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో షాద్‌నగర్ విద్యార్థుల ఘనత

**న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ మాస్టర్ అహ్మద్ ఖాన్‌కు ఘన సన్మానం**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 05:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. పటాన్‌చెరులోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఃలక్ష్యం షూటోకాన్ కరాటే అకాడమీ ఇండియాః ఆధ్వర్యంలో అనిల్ యాదవ్ నిర్వహించిన 4వ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-2026లో వీరు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ?ఈ పోటీల్లో పాల్గొన్న న్యూ పవర్ కుంగ్ ఫు కోచ్ మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. విద్యార్థుల ప్రతిభతో అకాడమీ ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో చాటిచెప్పారు. క్రీడాకారులను తీర్చిదిద్దడంలో అహ్మద్ ఖాన్ చూపుతున్న కృషిని అభినందిస్తూ, నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సన్మానించారు. అమర్ సింగ్ మాస్టర్, కేశవులు మాస్టర్ చేతుల మీదుగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ?ఈ కార్యక్రమంలో బాలరాజు మాస్టర్, శివ కృష్ణ మాస్టర్లతో పాటు పలువురు క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు.

# అవతాపురం గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ గద్దల పరమేశ్వర్**



**తొలి అక్షరం/పెద్ద వంగర జనవరి 5:** మండలంలోని అవుతాపురం గ్రామంలో నేడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అవుతాపురశీ గ్రామ సర్పంచ్ తోటకూర శ్రీనివాస్ యాదవ్ మరియు ఉప సర్పంచ్ గద్దల పరమేశ్వర్ పాల్గొని మహిళలకు చీరలు అందించడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇల్లు వంటివి మహిళల పేరుతోనే మంజూరు చేస్తున్నారని వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతిస్తుందని అన్నారు. గ్రామంలోని 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పంపించిన ఈ చీరలను ,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు అందరికీ చేరవేస్తామని ఉప సర్పంచ్ గద్దల పరమేశ్వర్ హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఉపేందర్ , వార్డు మెంబర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,గ్రామ మహిళా సంఘాల సి.ఎలు బొమ్మరబోయిన యాకన్న,కమ్మగాని అనిత, బెల్లంకొండ మమత మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి , గాదె రాజు వెంకటేష్, గాదరాజు రోహిత్, మంకాల మురళి తదితరులు పాల్గొనడం జరిగింది.

# సర్పంచులకు అండగా ఉంటా..

**కొత్తూరు మండల సర్పంచ్‌ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల జగన్**

**మండల సర్పంచ్‌ల సమాఖ్య సమావేశంలో కమిటీ ఎన్నిక**



**తొలి అక్షరం/కొత్తూరు,జనవరి 05:** మండల సర్పంచులకు అన్ని విషయాలలో అండగా ఉండి గ్రామాల ప్రగతికి తన వంతు సహకారం అందిస్తానని కొత్తూరు మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎర్రోళ్ల జగన్ అన్నారు. కొత్తూరు మండల సర్పంచ్ ల సర్వసభ్య సమావేశం ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా వై ఎం తాండాకు చెందిన పాత్లావత్ గోవింద్, కార్యదర్శిగా మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు, ఉప కార్యదర్శిగా కొడిచర్ల తండా సర్పంచ్ కొర్ర శాంతి, కోశాధికారిగా సిద్దాపూర్ సర్పంచ్ విస్లావత్ బాసు ఎన్నికయ్యారు. గౌరవ సభ్యులుగా ఎస్ బి పల్లి సర్పంచ్ సుమిత్ర మల్లారెడ్డి, ఇనుమునర్వ సర్పంచ్ లలితా గోపాల్, కొడిచర్ల సర్పంచ్ నరసమ్మ, మల్లాపూర్ సర్పంచ్ నరసింహ రెడ్డి, మల్లాపూర్ తాండ సర్పంచ్ మీనాక్ష దశరథ్, గూడూరు సర్పంచ్ దయానంద్, తీగాపూర్ సర్పంచ్ జయప్రద రెడ్డి ఎన్నికయ్యారు. ఎమ్మె సత్తయ్య, ప్రవీణ్ రెడ్డి, పాండు, ఎర్రోళ్ల యాదయ్య, విష్ణు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోమాలపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 05:** పోమాలపల్లి గ్రామ సర్పంచిగా బుర్రి స్వప్న, ఉప సర్పంచ్‌గా బుర్రి భూపాల్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా ఆఫీసర్స్ కాలనీలో నివాసం ఉంటున్న భూపాల్ రెడ్డి దంపతులను ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం నిన్న అభయాంజయ స్వామి గుడి ఆవరణలో నిర్వహించారు.అదేవిధంగా నాగులపల్లి ఉప సర్పంచిగా ఎన్నికైన కిరణ్ గౌడ్‌ను కూడా ఈ సందర్భంగా సన్మానించారు. నూతన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేసి ప్రజల ఆశలు నెరవేర్చాలని కాలనీవాసులు ఆకాంక్షించారు. కాలనీవాసుల అధ్యక్షుడు చెట్ల నరసింహ, మాజీ కౌన్సిలర్ పావని, హర్మల్ రవిప్రకాష్, ఈశ్వర్ టీచర్ రాజు, ఎల్ఐసి రాజు, చెట్ల శంకర్, చెట్ల వెంకటేష్, తిరుపతి గౌడ్, విశ్వనాథ్, జుట్టు నరసింహ, రెవెన్యూ డిపార్ట్మెంట్ వెంకట్రెడ్డి పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు...నిబంధనలు అతిక్రమిస్తే వ్యాపారులపై కఠిన చర్యలు

### షాద్‌నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి





**తొలి అక్షరం/నందిగామ, జనవరి 05:** యాసంగి సాగుకు అవసరమైన యూరియా ఎరువు సమృద్ధిగా అందుబాటులో ఉందని,రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఫరూక్ నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) రమాదేవి స్పష్టం చేశారు.సోమవారం షాద్‌నగర్ సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ రమాదేవి మాట్లాడుతూ...రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను నిబంధనల ప్రకారం మాత్రమే విక్రయించాలన్నారు. రైతులు తప్పనిసరిగా పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు ఫరూఖ్‌నగర్ మండలంలో 200 మెట్రిక్ టన్నుల (సుమారు 4,450 బ్యాగులు) యూరియా సరఫరా పూర్తయ్యిందని తెలిపారు. అలాగే ఈ సీజన్‌కు గాను ఇంకా 1,800 మెట్రిక్ టన్నుల యూరియా (సుమారు 40,000 బ్యాగులు) రానున్నాయని వెల్లడించారు.అధిక ధరలకు విక్రయించడం, నిల్వలు దాచడం, నిబంధనలు అతిక్రమించడం వంటి అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.లు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి నాయకులు విక్రమ్ శర్మ, దార సురేష్, ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు రహదారి పై ప్రయాణిస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు పాటించాలి...

- షాద్ నగర్ ఆర్‌టివో వాసు..
- షాద్ నగర్‌లో రహదారి భద్రత మాసోత్సవాలు..
- హాజరైన పట్టణ సీఐ విజయ్ కుమార్. ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్.






**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 05:** ప్రతి ఒకరు రహదారి ప్రయాణం చేస్తున్నపుడు సరైన భద్రత ప్రమాణాలు పాటించాలనీ షాద్ నగర్ ఆర్టీవో వాసు అన్నారు .సోమవారం షాద్ నగర్ పట్టణంలో రహదారి భద్రత వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రహదారి భద్రత మాసోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ,అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఈ నెల 1 వ తేదీ నుండి 31 వరకు ఈ మసోత్సవాలను నిర్వహించడం జరుతుందని అన్నారు ..అందులో బాగంగా స్కూల్ డ్రైవర్స్ కు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు..స్కూల్ పిల్లలను తమ గమ్యలకు సురక్షతంగా చేర్చాలని కోరారు. **జీరో అక్సిడెంట్ దిశగా చర్యలు చేపట్టాలి..** రహదారులపై జీరో యాక్సిడెంట్ దిశగా చర్యలు చేపట్టాలని షాద్ నగర్ సిఐ విజయ్ కుమార్ అన్నారు.. రహదారి భద్రత వాస ఉత్సవాల్లో సీట్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ముందుగా తన ఆరోగ్యాన్ని సరిగ్గా చూసుకోవాలని, డ్రైవర్ ఆరోగ్యంగా ఉన్నప్పుడే జీరో యాక్సిడెంట్ సాధ్యమవుతుందని తెలిపారు..స్కూల్ యాజమాన్యాలు తమ బస్సులకు సరైన ధృవ పత్రాలను,ఇన్సూరెన్స్ లను తప్పకుండా చేసుకోవాలని తెలిపారు.

# కదిలి వచ్చిన కళా పీఠం..

- కనువిందు చేసిన కమనీయ గీతం..
- విజయవాడలో పాటకు ప్రాణం పోసిన కళాకారులు..
- కిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య దుమ్మురేపిన ఎస్.ఎస్.కేపి టీం..
- పాటల పూదోటలలో విహరించిన ప్రేక్షకులు..
- ముఖ్య అతిథిగా సినీ నటుడు టార్జాన్..
- టార్జాన్‌ను ఘనంగా సత్కరించిన కళాపీఠం నిర్వాహకులు..
- విశిష్ట అతిథులుగా ఎం.డి ఖాదర్ గోరి, డాక్టర్ కాలేశా వలి
- పాట పాటకు అభినందనల వెల్లువ.. ఆడిటోరియంలో జనాల చిందులు
- కళాపీఠం తొమ్మిదవ వార్షికోత్సవం అదుర్స్








**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 05:** చక్కనైన సాహిత్యానికి ప్రాణం పోసే కవి బ్రహ్మలకు.. ఆ పాటకు తమ బాణీలతో జీవం పోసే సంగీత బ్రహ్మలకు మన తెలుగునాట కొదువే లేదు.. అద్భుతమైన గాయకులు ఆలపించి మురిపించిన ఆ పాటలు నేటికీ మన హృదయాలలో ఒలికిస్తున్నాయి తేనెల తేటలు.. అలాంటి పాటల పరిమళాలను మరోసారి ప్రేక్షక లోకానికి గుర్తు చేస్తూ వర్తమాన గాయకులు చేసిన పాటల సందడి క్రిక్కిరిసిన ప్రేక్షకుల చేత కరతాళ ధ్వనులు చేయించింది. సుమారు 6 గంటల పాటు మురిపించి మైమరపించింది. హైదరాబాద్ –విజయవాడలకు చెందిన శ్రీ సరస్వతి కళా పీఠం 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని హనుమంతరాయ గ్రంథలయంలో గల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. ‹ఈలపాట›లో పేరుగాంచిన మధుర గాయని రోజా, వేణుగోపాల్, కొమ్మినేని రత్నకుమారి, కే రమణి హరి, కళా పీఠం ముఖ్య సలహాదారు జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సినీ నటుడు లక్ష్మనారాయణ ( టార్జాన్) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి, ప్రముఖ ఆర్థోసర్జన్ కాలేశావలి పాల్గొన్న ఈ కార్యక్రమం తెలుగు పాటల తోటలో ప్రేక్షకులను విహరింపజేసింది. **పాటల పరవశంలో..** ఒకవైపు వర్తమాన గాయకులు.. మరోవైపు పెద్ద ఎత్తున హాజరైన ప్రేక్షకులు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా రాత్రి 10 గంటల వరకు పరవశించిపోయారు. గాయకులు ఎండి ఖాజా పాషా (కెపి), ఉదయ్ భాస్కర్, మోహన్, బిఎం కుమార్, మైనపాటి ప్రసాద్, క్రాంతి, సుదర్శన్, మహిళా గాయనీమణులు ఈలపాట రోజా, రత్న కుమారి, రమణి, సుధారాణి, విష్ణుప్రియ, లక్ష్మ నాయుడు తమ పాటలతో అలరించారు. క్రిమినల్ చిత్రంలోని తెలుసా మనసా ఉదయ భాస్కర్ విష్ణు ప్రియ ఆలపించిన గీతం ప్రేక్షకుల మన్ననలు పొందింది. రత్నకుమారి ఉదయ భాస్కర్ పాడిన మధుర మురళి హృదయ రవళి పాట ఆకట్టుకుంది. వేటగాడు చిత్రంలోని కొండమీద చందమామ.. మాయాబజార్ లోని లాహిరి లాహిరి లాహిరిలో.. నువ్వే కావాలి చిత్రంలోని కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడవెందుకు.. ఆరాధన చిత్రంలోని నా మది నిన్ను పిలిచింది గానమై పాట, రౌడీ ధర్బర్ చిత్రంలోని అందాల ఓ పూలరెమ్మ.. స్వయంవరం చిత్రంలోని ఆకాశం ఎందుకో పచ్చ పడ్డది.. యువరాజు చిత్రంలోని ఎవరో చెప్పారు చిన్నప్పుడు.. సూత్రధారులు చిత్రంలోని యాలేలో రామలా ఉయ్యాల, అదేవిధంగా శాంతినివాసం చిత్రంలోని పాట, స్వయంవరం చిత్రంలోని ఆకాశం ఎందుకో పచ్చ పడ్డది జర్నలిస్ట్ కేపీ విష్ణు ప్రియ పాడిన పాట, సుదర్శన్ ప్రసాద్ జర్నలిస్ట్ కేపీ పాడిన కామెడీ గీతం అయ్యయ్యో చేతుల డబ్బులు పోయెనే చివర్లో ఆసక్తి రేకెత్తించింది. శశివదనే, ఘల్లు ఘల్లుమంటూ, పంట చేలు పాలకంకి నవ్వింది ఎన్నో పాటలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకొని వారి చేత కరతాళత్వనులు చేయించాయి. **వద్దేది, కొప్పురపు ఉమా,** పాటలు సాగినంత సేపు ప్రేక్షకులు కరతాల ధ్వనులు చేస్తూ మురిసిపోయారు. జర్నలిస్టు కేపీ విష్ణు ప్రియ పాడిన వహవా నీ యవ్వనం పాటకు ఆడిటోరియంలో ప్రేక్షకులు చిందులు వేశారు. గాయకులను ప్రోత్సహించారు. ఎప్పుడు ఏ పాటల కార్యక్రమం పెట్టిన తమదైన ముద్ర వేసే కళా పీఠం ఈసారి కూడా కళాకారులను తమదైన శైలిలో మెరిపించింది.. చూడడానికి వచ్చిన ప్రేక్షకులను మురిపించి మైమరపించింది. **ప్రతిపాట వీనులవిందు..: సినీ నటుడు టార్జాన్** శ్రీ సరస్వతి కళాపీఠంతో ఏడాదికాలంగా తనకు అనుబంధం ఉందని, ప్రతి పాట వీనుల విందుగా పంచామృతంగా ప్రేక్షకులకు అందిస్తూ గొప్ప పేరు తెచ్చుకుంటున్నారని సినీ నటుడు టార్జాన్ అభినందించారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ ఈ విజయవాడ వాసి కావడం, ఆయన ద్వారానే నేను తెలుగు తెరకు శివ సినిమా ద్వారా పరిచయం కావడం అదృష్టం అన్నారు. అలాంటి విజయవాడలో ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయనను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ చిన్నతనం నుంచి సంగీతం అంటే తనకు ప్రాణమని, తన పాటలను జనాల్లోకి తీసుకువెళ్లేందుకు నాకు దొరికిన ఒక చక్కని వేదిక సరస్వతి కళా పీఠం అని అన్నారు. భవిష్యత్తులోనూ చక్కనైన పాటలతో సంస్థ ప్రతిష్టను నిలబెట్టేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఆల్ ఇండియా కృష్ణ మహేష్ ప్రజాసేన రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ఖాదర్ గోరి మాట్లాడుతూ సినిమా పాట ప్రతి ఒక్కరికి హృదయాన్ని కలిగిస్తుందని, అలాంటి పాటకు ప్రాణం పోస్తున్న కళాకారులందరూ అభినందనీయులని పేర్కొన్నారు. సరస్వతి కళా పీఠానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ సిద్ధాంతి ప్రసూన రామన్, కళాపోషకురాలు పరుచూరి విజయలక్ష్మి, కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలు డేవిడ్ రాజు, వీరభద్రరావు, కృష్ణాజి, సుబ్రహ్మణ్య శాస్త్రి, వద్దేది రామకృష్ణ, కొప్పురపు ఉమా, బలరాం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి 45 ఫిర్యాదులు

- పెండింగ్ లేకుండా పరిష్కరించాలి:

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశం





**తొలి అక్షరం/షాద్ నగర్,జనవరి 05:** సోమవారం రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 45 ఫిర్యాదులు అందాయి. ప్రజల నుండి వివిధ అంశాలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వీకరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ప్రజావాణి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాకేష్ రెడ్డి హాజరై, జిల్లా స్థాయిలో ప్రజావాణి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును పెండింగ్ లేకుండా పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు జిల్లా అధికారులు ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత శ్రద్ధ కనబర్చాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం కేవలం ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమంగా కాకుండా, సమస్యలకు పరిష్కారం చూపే వేదికగా మారాలన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే వాటిపై చర్యలు తీసుకొని పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజలకు అవసరమైన మార్గదర్శనం, సహకారం అందించడంలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని సూచించారు.ఈ ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 19, ఇతర శాఖలకు సంబంధించినవి 26 ఫిర్యాదులు అందగా, మొత్తం 45 దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, యూరియా యాప్ లాంచ్ అనంతరం యాప్ నిర్వహణలో సమస్యలు రాకుండా ప్రతి హాబిటేషన్‌లో పంచాయతీ సెక్రటరీలు, జీపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలకు ముందుగానే శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.అలాగే రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా అండర్–15, అండర్–19 మహిళా చెస్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లలో విజయం సాధించిన, అత్తాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న జి. శివాంషికను జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు, జర్నలిస్టులకు ప్లాట్లు ఇవ్వాలి

- అసెంబ్లీలో స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్‌నగర్, జనవరి 05:** ఉద్యమకారులు, జర్నలిస్టుల సహకారంతో అధికారంలోకి వచ్చి పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని తీవ్రంగా మోసం చేసిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. కనీసం ఇప్పుడైనా న్యాయం చేయాలంటూ ఉద్యమకారులకు,జర్నలిస్టులకు వెంటనే ప్లాట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ ప్రసాద్ రావు ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.అసెంబ్లీలో మాట్లాడుతూ... ఫరూక్‌నగర్ మండలం కంసాన్‌పల్లిలో గత ప్రభుత్వ హయాంలో 50 ఎకరాల్లో ప్రారంభించిన ఘణీకృత పశు ఉత్పత్తి కేంద్రాన్ని అర్ధాంతరంగా వదిలేశారని విమర్శించారు. వెంటనే ఆ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువస్తే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.అలాగే నియోజకవర్గంలో కొత్త మండలాలు, కొత్త పంచాయతీలు ఏర్పాటు చేసినప్పటికీ వాటికి సొంత భవనాల నిర్మాణం జరగక పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మండలాలు,పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో అనేక మందికి ఇప్పటికీ రేషన్ కార్డులు అందకపోవడమే కాకుండా డీలర్ల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. ఈ రెండు సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరినట్లు వెల్లడించారు.ఇక అసెంబ్లీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రస్తావించిన ముఖ్యమైన అంశం ఉద్యమకారులు, జర్నలిస్టులకు ప్లాట్ల కేటాయింపే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఉద్యమకారులు ప్లాట్ల కోసం ఎదురు చూస్తుండగా, జర్నలిస్టులు దాదాపు మూడు దశాబ్దాలుగా నిరీక్షస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఈ వర్గాలపై దృష్టి సారించలేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ప్లాట్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, ఆ హామీ మేరకు అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించడం శుభపరిణామమని పాత్రికేయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ప్లాట్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని, లేకపోతే గత ప్రభుత్వాల సరసన చేరాల్సి వస్తుందని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.



# అన్నారం గ్రామంలో ఎన్.ఎస్.ఎస్. సేవా కార్యక్రమాలు

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 05:** షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) యూనిట్1 ఆధ్వర్యంలో అన్నారం గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం మూడో రోజు కార్యక్రమాలు ప్రజలలో విశేష స్పందన పొందాయి. ఈ సందర్భంగా వాలంటీర్లు గ్రామ వీధుల్లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం మానేసి కాటన్ వంటి పర్యావరణహిత పదార్థాలు ఉపయోగించాలని నినాదాలు చేస్తూ గ్రామస్తులను చైతన్యపరిచారు. మధ్యాహ్నం ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ ప్రముఖ వైద్యుడు ప్రొఫెసర్ డా. సి. రామకృష్ణ రిసోర్స్ పర్సన్‌గా హాజరై చెవిలోని భాగాలు, శబ్ద తరంగాలను చెవి గ్రహించే విధానం, పుట్టిన శిశువుల్లో వినికిడి సామర్థ్యాన్ని గుర్తించే పద్ధతులపై అవగాహన కల్పించారు. 'ఆటోఅకాస్టిక్ ఎమిషన్' పరికరం ద్వారా చెవుడు నిర్ధారణ చేయవచ్చని వివరించారు. 20 నుంచి 60 డెసిబెల్స్ మధ్య ధ్వనులు వినడం మంచిదని, 100 డెసిబెల్స్‌కు మించిన శబ్దాలు చెవికి ప్రమాదకరమని తెలిపారు. మద్యపానం, పొగాకు అలవాట్లు, కొన్ని జెనెటిక్ కారణాలు వినికిడి లోపాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. అలాగే 'ఎపిస్టాక్సిస్' (ముక్కు నుంచి రక్తస్రావం), థైరాయిడ్ సమస్యలు, ఎక్కిళ్లకు గల కారణాలపై కూడా అవగాహన కల్పించారు. డా. రామకృష్ణకు గ్రామ సర్పంచ్ శ్రీమతి సి. లావణ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం షాద్‌నగర్ కళాశాల కామర్స్ లెక్చరర్ యాదగిరి సైబర్ సెక్యూరిటీపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.








సాయంత్రం యోగా, సూర్య నమస్కారాలతో శిబిరాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. రవి ప్రసాద్, అధ్యాపకులు బి. యాదగిరి, నాగసందీప్, డా. ఎస్. నాదెరా బేగం, పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్ర, గ్రామ పెద్దలు మరియు 50 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ గ్రానైట్ తవ్వకాలు పరిరక్షణకు విఘాతాలు....

- అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేసి పర్యావరణాన్నీ కాపాడాలి...
- నారాయణగిరిలో ఉన్న చారిత్రక , ఆధ్యాత్మిక ప్రాంతాలను కాపాడాలి....
- జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన గ్రామస్థుడు మజ్జిగ లింగం...



తేది: 05-01-2026
గౌరవనీయులైన హనుమకొండ జిల్లా కలెక్టర్ గారికి,
GRIEVANCE CELL
Forwarded to A.D. Mines
taking necessary action as per rules.
ఫోన్ నం 9948175266

**తొలి అక్షరం/హన్మకొండ,జనవరి 5:** అక్రమ మైనింగ్, గ్రానైట్ తవ్వకాలు చారిత్రక సంపదను, జైనులు బుద్ధులు ధ్యానం చేసిన, ఆనవాళ్ళు ఆధారాలను శిలాశాసనం నాశనం అవుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని, హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామ శివారులో జరుగుతున్న అక్రమ మైనింగ్, క్రషర్, గ్రానైట్ కంపెనీలను మూసివేసి ఆయా ప్రాంతాల్లో ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక సంపదను కాపాడాలని గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నారాయణగిరి శివారులో ఉన్న నరసింహ స్వామి గుట్ట, మధ్యలోని బోడు, బొడగుట్ట ప్రాంతాలల్లో తెలంగాణ చారిత్రక ఆధారాలు, జైనుల, బుద్ధుల ధ్యానం చేసిన ఆధారాలు, ఆనవాళ్లు, గుర్తులు, ఆ ప్రాంత పరిసరాల్లో ఓ శిలాశాసనం ఉన్నట్లు లేఖలో పేర్కొన్నారు. అలాగే ఇక్కడ అనుమతులకు మించి అక్రమ మైనింగ్, గ్రానెట్ తవ్వకాలు జరుగుతున్నాయని, వీటి ద్వారా పర్యావరణ పరి రక్షణకు విఘాతం కలగడమే కాకుండా, ఇక్కడ నుండి వెళ్లే భారీ వాహనాలతో రోడ్లు ధ్వంసం అవుతూన్నాయని పేర్కొన్నారు. నిత్యం భారీ వాహనాల రాకపోకలతో ఇటు వాహనదారులు, అటు విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులో తెలిపారు. పురావస్తు శాఖ అధికారులు చారిత్రక ప్రాంతాల్లో పర్యటించి ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన అంశాలను గుర్తించి కాపాడాలని, అలాగే మైనింగ్ ను అరికట్టాలని కోరారు.

# మౌనమే భాషగా.. ఆధ్యాత్మికతకు వేదికగా మల్లూరు

- **ప్రముఖ ఆధ్యాత్మిక విశ్లేషకులు పీవీ వెంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),జనవరి5:** మల్లూరు అది కేవలం ఒక గ్రామం కాదు ఒక అనంతమైన ఆధ్యాత్మిక అనుభూతి. ప్రకృతి ఒడిలో పరమాత్ముడు ఒదిగిపోయిన అరుదైన దృశ్యం. హేమాచల గిరి శ్రేణుల మధ్య అర్థచంద్రాకారంలో వెలసిన ఈ పుణ్యక్షత్రం, ఆధునిక ఒత్తిళ్లతో సతమతమవుతున్న మానవాళికి ఒక నిశ్శబ్ద ఉపదేశంలా కనిపిస్తోంది అని ప్రముఖ ఆధ్యాత్మిక విశ్లేషకులు పీవీ వెంకటేశ్వర రావు కొనియాడారు. మల్లూరు హేమాచల లక్ష్మనరసింహ స్వామి క్షత్ర విశిష్టతను వివరిస్తూ ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... **నిశ్శబ్దమే ఒక శక్తి:** మల్లూరు పర్వతాల మధ్య గాలి మర్మర ధ్వనులు, లోయల నిశ్శబ్దం మనకు ఒక విషయాన్ని పదే పదే గుర్తుచేస్తాయి. నిశ్శబ్దంలోనే అపారమైన శక్తి ఉందని. ఈ కొండల గుండా ప్రయాణిస్తుంటే మనలోని అలజడి అణగిపోయి, మనసు ప్రశాంత సముద్రంలా మారుతుంది. ఇది యాత్రికులు చేసే పర్యటన కాదు, భక్తులు చేసే ఆత్మశోధన. **కఠినమైన దారి.. వినమ్రమైన హృదయం:** స్వామి సన్నిధికి చేర్చే ఆ రాతి మెట్లు భక్తుడి సహనానికి పరీక్షలు. శరీరం శ్రమించి, శ్వాస వేగవంతమైనప్పుడే మనసులోని అహంకారం కరిగిపోతుంది. ప్రతి మెట్టు ఎక్కుతున్న కొద్దీ ప్రాపంచిక బంధాలు వెనుకబడి, భక్తి మాత్రమే తోడొస్తుంది. అందుకే ఇది కేవలం గర్భగుడి దర్శనం కాదు, భక్తుడి ఆత్మసాక్షత్కారం. **మృదువైన శిల.. అంతుచిక్కని లీల:** ఈ క్షత్రంలోని ప్రధాన విగ్రహం ఒక అద్భుతం. సాధారణంగా శిల అంటే కఠినంగా ఉండాలి, కానీ ఇక్కడ స్వామి విగ్రహం మానవ దేహంలా మృదువుగా ఉంటుంది. భక్తులు స్పర్శించినప్పుడు అది రాయిలా కాకుండా, జీవంతో ఉన్న శరీరంలా అనిపించడం దైవిక లీల తప్ప మరొకటి కాదు. ఆ పాదాల వద్ద వంగి నమస్కరిస్తే కలిగే ధైర్యం వర్ణనాతీతం. **నిరంతర జలధార.. అమృత ప్రవాహం** ఏ కాలమైనా, ఏ ఋతువైనా ఇక్కడ చింతామణి జలపాతం నిరంతరం ప్రవహి స్తూనే ఉంటుంది. తరాలు మారుతున్నా, కరువులు వచ్చినా ఎండిపోని ఈ పవిత్ర తీర్థం స్వామి అనుగ్రహానికి నిదర్శనం. ఈ నీటిలో ఔషధ గుణాలు ఉన్నాయని, ఏళ్ల తరబడి నిల్వ చేసినా చెడిపోదని భక్తుల నమ్మ కం. ఇది కేవలం నీరు కాదు, సర్వరోగ నివారిణిగా భావించే దైవిక తీర్థం. మల్లూరు అంటే పచ్చని ప్రకృతి, వెచ్చని భక్తి కలిసిన సంగమం. ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు ఒక కొత్త దృష్టిని, గుండె నిండా ప్రశాంతతను మోసుకెళ్తాడు. మల్లూరు నేర్పే మౌన పాఠం ప్రతి ఒక్కరి జీవితానికి దిక్సూచి కావా లి. మల్లూరు కేవలం దర్శనానికి వెళ్లే స్థలం కాదు, ఆత్మను మేల్కొలిపే యాత్ర. ప్రకృతిని ప్రేమిస్తూ, భక్తిని ఆస్వాదించే ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా దర్శించాల్సిన క్షత్రం ఇది అని ప్రముఖ ఆధ్యాత్మిక విశ్లేషకులు పీవీ వెంకటేశ్వర రావు పేర్కొన్నారు.





# లేప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ పూర్తి

- 8,13,286 మందిని సర్వే చెయ్యగా 2582 అనుమానితుల గుర్తింపు
- ఐదు కేసులు నిర్ధారణ... కొనసాగుతున్న చికిత్స
- డిఎంహెచ్‌ఓ డాక్టర్.ఏ.అప్పయ్య

**తొలి అక్షరం/హన్మకొండ, జనవరి 05 :** జిల్లాలో లెప్రసీ కేసులు గుర్తించడం అలాగే వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కలిగించడానికి లేప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ నిర్వహించి పూర్తి చేసినట్లు హన్మకొండ డిఎంహెచ్‌ఓ డాక్టర్.ఏ.అప్పయ్య తెలిపారు. ఈ సర్వేలో భాగంగా 2,10,861 గృహాలను సందర్శించి 8,13,286 మంది ప్రజలను సర్వే చేయడం జరిగిందని ఇందులో 2582 మంధిని ప్రాథమికంగా అనుమానితులను గుర్తించడంతో పాటు ఐదుగురిని నిర్ధారించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇంకా అనుమానితులకు పరీక్షలు నిర్వహించి నిర్ధారించిన వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమన్ని అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ జి. మదన్మోహన్రావు ,హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ .శ్రీనివాస్, డిపిఎంఓలు సతీష్ రెడ్డి, రవీందర్ లు పర్యవేక్షంచగా ఏఎన్ఎంలుల. ఆశలు పాల్గొన్నారని ఆయన తెలిపారు.



# మీడియా సెల్ అధ్యక్షులు డేవిడ్ రాజు సేవలు అభినందనీయం: ఏఐసీసీ



**తొలి అక్షరం/కల్లూరు, జనవరి 5 :** క్రైస్తవ సమాజ సంక్షేమ సంస్థ అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ వారికి ప్రభుత్వానికి వారధిగా ఏఐసీసీ మీడియా సెల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పాస్టర్ దాసరి డేవిడ్ రాజ్ అందిస్తున్న మీడియా పరమైన సేవలు ఎంతో అభినందనీయమని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి. ఏనోశ్ కుమార్, జిల్లా ఫైర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ టి. నిర్మల్ కుమార్ లు ముక్తకంఠంతో కితాబిచ్చారు. గడచిన అనేక సంవత్సరాలుగా ఏఐసీసీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగినటువంటి అనేక క్రైస్తవ సమాజ హిత కార్యక్రమాలను ఎంతో సామర్థ్యంతో మీడియా ద్వారా ప్రజలలోనికి ప్రభుత్వానికి చేరవేస్తూ ఏఐసీసీ రాష్ట్ర వ్యాప్తంగా బలపడడానికి మీడియా సెల్ అధ్యక్షులుగా పాస్టర్ దాసరి డేవిడ్ రాజు అందించిన సేవలు ఎంతో అభినందనీయమని సోమవారం పట్టణ కేంద్రంలోని టీజీఎం వర్షిప్ సెంటర్లో జరిగిన నియోజకవర్గ ఏఐసీసీ విస్తృతస్థాయి సమావేశంలో వారన్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరి భవిష్యత్తులో మరిన్ని సేవలు ఏఐసిసి అభివృద్ధికి అందించాలని, ఏఐసిసి లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఈ సందర్భంగా దీవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి బ్రదర్ బాలరాజు, నియోజకవర్గ కమిటీ బాధ్యులు, మండల కమిటీ బాధ్యులు, నియోజకవర్గంలోని ఏఐసీసీ పాస్టర్లు పాల్గొన్నారు.

# కంటిచూపుకై సహకరించరూ...!

- **ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు..!**

**తొలి అక్షరం/ఖమ్మం, జనవరి 5 :** పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే ఓ యువకుడికి ఆ పెయింటింగ్ కెమికల్స్ ప్రభావానికి రెండు కళ్ళు పోయిన ఘటన ఖమ్మం జిల్లా పాండురంగాపురంలో చోటు చేసుకుంది. ఖమ్మం నగరానికి ఆనుకుని ఉన్న పాండురంగాపురానికి చెందిన ఏర్పుల శ్రీకాంత్ అనే యువకుడు పెయింటింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వాడు. గత 20 ఏళ్లుగా ఆ వృతి మీదనే ఆధారపడి జీవిస్తున్నాడు. ఈ క్రమంలో గత మూడున్నర సంవత్సరాల క్రితం నుంచి కంటి చూపు మందగిస్తూ వస్తుందని, క్రమ క్రమంగా తగ్గిపోయి మూడు సంవత్సరాల క్రితం పూర్తిగా కంటి చూపు పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. తల్లిదండ్రి లేకుండా అనాధగా పెరిగిన శ్రీకాంత్ వివాహం చేసుకున్న కొద్ది సంవత్సరాలకే కంటి చూపు కూడా పోవడంతో కుటుంబం వీధిన పడిందని స్థానికులు అంటూ అంటున్నారు. రెక్కడితేగాని డొక్కాడని పేదింటి పెయింటర్ కు 36 ఏళ్లకే కొండంత కష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో 5 లక్షల వరకు ఖర్చు చేశామని, కేరళా వైద్యంతో కంటిచూపువచ్చే అవకాశం ఉన్నదని, దానికి 5 లక్షలకు పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు చెప్పాడు. మానవతా వాదులు, దాతలు వైద్యం చేయించడానికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాడు. సహాయం చేయాలనుకునే దాతలు 8019222023 నెంబర్ ను సంప్రదించాలని వేడుకున్నాడు.

